జిల్లా విద్యాశాఖాధికారి గారి కార్యావర్తనలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా

ప్రస్తుతము: శ్రీ పి. రమేష్, యం.ఏ., యం.ఎడ్.

Rc. No: 5/Exe/DCEB/2021 తే 25.10.2021 ది

విషయము: FA-I పరీక్షల నిర్వహణ, మూల్యాంకనము – పరిశీలనకు సంబంధించి – పరిశీలకుల ఏర్పాటు – FA-I అంతర్గత మార్కుల పరిశీలన - కమిటీ వారి కార్యావర్తనలు

సూచన: Director, SCERT-AP వారి కార్యావర్తనలు Rc No: ESE02 / 567 / 2021-SCERT /2021 Dt: 14.10.2021

FA-I పరీక్షల నిర్వహణ, మూల్యాంకనము లకు సంబంధించి, అన్నియాజమాన్యములలోని ప్రతి పాఠశాలకు మరొక పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయుడు / ప్రధానోపాధ్యాయురాలు తే 27.10.2021, 28.10.2021 ది లలో పరిశీలనకు వెళ్ళి SCERT-AP వారు పంపిన ప్రశ్నాపత్రాలతో FA-I పరీక్షలు పరీక్షలు నిర్వహించబడ్డాయా, ఉపాధ్యాయులు మూల్యాంకన మార్గదర్శకాలను వ్రాసి జవాబు పత్రాలను మూల్యాంకనంచేసి మార్కులు వేశారా, అవి సక్రమంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించాలి.

◆ బాధ్యతలు ఇలా...

- ఉప విద్యా శాఖాధికారులు ఉన్నత పాఠశాలల పరిశీలనకు, ఎంఈవోలు ప్రాథమిక పాఠశాలల పరిశీలనకు ఏయే ప్రధానోపాధ్యాయులు వెళ్ళాలో తే 26.10.2021 ది కేటాయిస్తారు.
- ప్రధానోపాధ్యాయులు తమకు కేటాయించిన పాఠశాలలు సందర్శించి ఈపాఠశాలల్లో ఫార్మెటివ్‌పరీక్షలు నిర్వహించిన తీరు పరిశీలిస్తారు.
- ఫార్మెటివ్ పరీక్షలకు సంబంధించి నాలుగు సాధనాలు; విద్యార్థుల భాగస్వామ్యము-భాగస్వామ్యము-ప్రతిస్పందనలు (10 మా), వ్రాతపని (10 మా), ప్రాజెక్టు నివేదికలు (10 మా), లఘు పరీక్ష (20 మా) జవాబు పత్రాలను పరిశీలిస్తారు.
- జవాబు పత్రాలను ఉపాధ్యాయులు మూల్యాంకన మార్గదర్శకాల ప్రకారం జవాబు పత్రాలను మూల్యాంకనంచేసి మార్కులు వేశారా, ఈ పరీక్షల మార్కులు పాఠశాల కంసాలిడేట్ రిజిష్టరులో పొందుపర్చారా లేదా అనే విషయాలన్నింటిని పరిశీలిస్తారు
- ప్రతి తరగతి నుండి, ఏవైనా రెండు సబ్జెక్టులయందు కనీసం ఒక్కొక్కవిద్యార్థి యొక్కFA-I నాలుగు సాధనాలు పరిశీలిస్తారు. కానీ మొత్తముపై పాఠశాలలోని అన్ని తరగతులు, అందరు ఉపాధ్యాయుల మూల్యాంకనములు పరిశీలిస్తారు
- పరిశీలన అనంతరం "పరిశీలన పత్రాలను" మండల్ విద్యాశాఖాధికారులకు (PS/UP), ఉప విద్యాశాఖాధికారులకు (HS) సమర్పిస్తారు.
- అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు / ఉపాధ్యాయులు పరిశీలకులకు అందుబాటులో ఉండి ఈ పరిశీలనా కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయడానికి అన్ని భాధ్యతలు తీసుకోవాలి.
- పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పరిశీలనానతరం మార్కులను తే 01.11.2021 ది లోపుగా ఆన్ లైన్ నందు అప్లోడ్ చేయుటకు చర్యలు తీసుకోవాలి.

◆ ఇందు కొరకు తే 26.10.2021 ది లోపుగా అన్నిపాఠశాలలవారు సిద్ధం చేయవలసిన రికార్డులు :

1. ఫార్మెటివ్ పరీక్షలకు సంబంధించి విద్యార్థుల నోట్‌పుస్తకాలు, రాతపని, ప్రాజెక్టు నివేదికలు.
2. ఫార్మెటివ్ ఎస్సెస్‌మెంట్-1 లఘు పరీక్ష యొక్క జవాబు పత్రాలు,
3. పాఠశాల మార్కుల రికార్డులు ,
4. DEO గారి వెబ్ సైటులో ఇవ్వబడిన "Certificate of Verification" ఫార్మెట్ (2 లేక 3).

జిల్లా విద్యాశాఖాధికారి,
SPS నెల్లూరు జిల్లా

25/10/21

సెక్రటరి, DCEB నెల్లూరు

**Conduct of Formative Assessment - I ; 2021-22**
**Sri Potti Sriramulu Nellore District.**
**CERTIFICTE OF VERIFICATION** **Dt:**

| | | | |
|---|---|---|---|
| School Name : | | UDISE: | |
| Address: | | Medium : | |

| S. No. | Subject | Class | Roll No | Name of the Student | Marks secured in FA-I tool | | | | Is valuation Proper? |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | 1 | 2 | 3 | 4 | Remarks |
| 1 | | | | | | | | | |
| 2 | | | | | | | | | |
| 3 | | | | | | | | | |
| 4 | | | | | | | | | |
| 5 | | | | | | | | | |
| 6 | | | | | | | | | |
| 7 | | | | | | | | | |
| 8 | | | | | | | | | |
| 9 | | | | | | | | | |
| 10 | | | | | | | | | |
| 11 | | | | | | | | | |
| 12 | | | | | | | | | |
| 13 | | | | | | | | | |
| 14 | | | | | | | | | |
| 15 | | | | | | | | | |
| 16 | | | | | | | | | |
| 17 | | | | | | | | | |
| 18 | | | | | | | | | |
| 19 | | | | | | | | | |
| 20 | | | | | | | | | |
| 21 | | | | | | | | | |
| 22 | | | | | | | | | |
| 23 | | | | | | | | | |
| 24 | | | | | | | | | |
| 25 | | | | | | | | | |

Verifying officers Remarks:

Signature of the school
Headmaster with seal

Signature of the verifying
Headmaster with seal

## నిర్మాణాత్మక మూల్యాంకనము గురించిన ప్రాథమిక సమాచారము.

### ► నిర్మాణాత్మక మూల్యాంకనము అంటే ఏమిటి?

విద్యాహక్కు చట్టం 2009, అధ్యాయం 5 సెక్షన్ 29 ,సబ్ సెక్షన్ 2 ప్రకారం విద్యార్థుల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మూల్యాంకనం చేయాలని నిర్దేశించడం జరిగింది.

తరగతి గదిలో బోధనాభ్యసన కృత్యాలలో పిల్లలు పాల్గొంటున్నప్పుడు తరగతి గదిలో జరిగే చర్చలు , వచ్చే సమాధానాలు, పాఠ్యభాగం చివరన గల అభ్యాసాలను సాధించే తీరు, నోటు పుస్తకాలు రాసే విధానం, ఇంటిపని , ప్రాజెక్టు పనులు మొదలైన వాటి ఆధారంగా పిల్లలు ఏమి నేర్చుకున్నారో ఎలా నేర్చుకుంటున్నారో, ఉపాధ్యాయుడు అంచనా వేయునది **నిర్మాణాత్మక మూల్యాంకనము**. ఒక విద్యా సంవత్సరంలో మొత్తం **4** నిర్మాణాత్మకమూల్యాంకనాలను మదింపు చెయ్యవలెను. ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనం **50** మార్కులకు నిర్వహించవలసి ఉంటుంది.

### ► నిర్మాణాత్మక ముల్యాంకనము - సాధనాలు

| | | | |
|---|---|---|---|
| 1. పిల్లల భాగస్వామ్యం- ప్రతిస్పందనలు | - 10 మార్కులు | 2. రాత పనులు | - 10 మార్కులు |
| 3. ప్రాజెక్టు పనులు | - 10 మార్కులు | 4. లఘు పరీక్ష | - 20 మార్కులు |
| | | మొత్తం | - 50 మార్కులు |

### ► 1. పిల్లల భాగస్వామ్యం- ప్రతిస్పందనలు:10 మార్కులు

**(a) Languages ( భాషలు): తెలుగు, హిందీ, ఆంగ్లము: పుస్తక సమీక్ష( బుక్ రివ్యూ):**

విద్యార్థి ఒక పుస్తకాన్ని గాని, కథను గాని, పత్రికను గాని, చదివి అందులోని విషయాన్ని వ్యాఖ్యానించాలి, విశ్లేషించాలి, వివరించాలి. తనకు అది ఎందుకు నచ్చిందో, ఎందుకు నచ్చలేదో వివరించగలగాలి. ప్రతి విద్యార్థికి వేరు వేరు పుస్తకాలను అందించి సమీక్ష నిర్వహించాలి.

సమీక్ష లో ప్రధానంగా మూడు అంశాలు ఉంటాయి అవి:

1. పుస్తక పరిచయం - 2 మార్కులు
2. విషయ వివరణ - 4 మార్కులు
3. స్వీయ అభిప్రాయం - 4 మార్కులు

**b) గణితం: నూతన సమస్యల తయారీ మరియు సాధన,**

వివిధ భావనలపై సమస్యల యొక్క తార్కికత, క్లిష్టత, నిజ జీవిత వినియోగం వంటి అంశాల ఆధారంగా నూతన సమస్యలను రూపొందింప చేయాలి. వాటి సాధనలను చేయించగలగాలి. ప్రతి నిర్మాణాత్మక మదింపుకు కనీసం ఐదు కొత్త ప్రశ్నలు రూపొందింప చేయాలి. ప్రతి ప్రశ్నకు 2 మార్కుల చొప్పున కేటాయించాలి. విద్యార్థులు అడిగే సందేహాలను కూడా కొత్త ప్రశ్నలు గా పరిగణించవచ్చు .

**c) భౌతిక, జీవ శాస్త్రాలు: ప్రయోగ శాల కృత్యాలు**

ప్రయోగశాలలో ప్రయోగాలు చేసే విధానాన్ని , నైపుణ్యాన్ని మదింపు చేయాలి. ప్రయోగం చేసే పద్ధతికి , ప్రయోగశాల రికార్డుకు మార్కులు కేటాయించాలి. రికార్డు నందు 1.ఉద్దేశ్యము 2. కావలసిన పరికరాలు/ రసాయనాలు 3. జాగ్రత్తలు 4. ప్రయోగ విధానం 5. పరిశీలనా నమోదు. 6. ఫలితాల విశ్లేషణ 7. సాధారణీకరణం వంటి అంశాలు ఉండాలి. ప్రయోగం చేసే పద్ధతికి: 4 మార్కులు. ప్రయోగాల రికార్డుకు: 6 మార్కులు

**d) సాంఘిక శాస్త్రము: సమకాలీన/ సామాజిక అంశాలపై విశ్లేషణ.**

ప్రతి నిత్యం మీడియాలో , వార్తా పత్రికలలో వచ్చే పాఠ్యాంశానికి అనుబంధించిన సామాజిక సమస్యలు , వర్తమాన అంశాలను కొన్నింటిని ఎంపిక చేసుకొని విద్యార్థుల అభిప్రాయాలు నోటు పుస్తకంలో రాయించాలి. వారి ప్రతి స్పందనలు, వ్యాఖ్యానాలను సమస్య పట్ల వారికి గల అవగాహనను లోతుగా పరిశీలించి 10 మార్కులను కేటాయించాలి.

### ► 2. రాత అంశాలు: 10 మార్కులు

విద్యార్థులు రాసే నోటు పుస్తకాలు, ఎసైన్మెంట్లు, పాఠ్యాంశాలలోని అభ్యాసాలు పూర్తి చేయటం, పట్టికలు నింపటం , బొమ్మలు వేయటం ,సొంతంగా రాసే రచనలు మొదలైనవి ఈ అంశము క్రిందకు వస్తాయి. పాఠ్య పుస్తక అభ్యాసాలు/ పట్టికలు నింపటం : 3 మార్కులు , అభ్యసనం మెరుగుపరుచుకుందాం / ఇవి చేయండి వంటి సృజనాత్మక కృత్యాలు : 3 మార్కులు, రెగ్యులర్ మరియు నిర్మాణాత్మక మదింపు నోటు పుస్తకాల సక్రమ నిర్వహణ, సమయానికి సమర్పించడం , దోషరహితంగా రాయట : 4 మార్కులు.

## ► 3. ప్రాజెక్టు పనులు: 10 మార్కులు

విద్యార్థులలో పరిశోధన పట్ల ఆసక్తి కలిగించటం ప్రాజెక్టు పనుల ప్రధాన ఉద్దేశ్యం. సమస్యను గుర్తించటం ,సమాచారాన్ని సేకరించటం, సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించడం, విశ్లేషించడం, నివేదిక రాయటం, నివేదికను సమర్పించటం అనే సోపానాలు ప్రాజెక్టులో ఉంటాయి. అందుబాటులో ఉండే వనరులకు లోబడి ప్రాజెక్టు పనిని కేటాయించాలి. అంతర్జాలం మీద పూర్తిగా ఆధారపడే వాటిని ఇవ్వరాదు. ప్రాజెక్టులను వ్యక్తిగతంగా లేదా జట్టుగా ఇవ్వవచ్చు . గ్రూపులకు శాశ్వతంగా పేర్లు కేటాయించు కొనుట మంచిది. శాస్త్రవేత్తలు, స్వాతంత్ర సమరయోధులు , కవులు, రాజులు , రాజ్యాలు, క్రీడాకారులు మొదలగు విభాగాల నుండి ఒక్కొక్క తరగతికి ఒక విభాగాన్ని కేటాయించి గ్రూపులకు పేర్లు నిర్ణయించాలి. ప్రతి విద్యా సంవత్సరానికి కనీసం 4 ప్రాజెక్టులను విద్యార్థులచే చేయించాలి.

1) FA-1 కు సమాచార సేకరణకు, క్షేత్ర పర్యటనకు సంబంధించిన ప్రాజెక్టులు.

2) FA-2, FA-4 లకు పాఠశాలలో పూర్తి చేయదగిన ప్రాజెక్టులు.

3) FA-3 కు నమూనాలు (models) తయారు చేయు ప్రాజెక్టులు నిర్వహించాలి.

కొన్ని ప్రాజెక్టులను ఉపాధ్యాయులు ఎంపిక చేసి విద్యార్థులకు ఇచ్చి అందులోనుంచి ఒక ప్రాజక్టు ను విద్యార్థులను ఎంపిక చేసుకొనమని చెప్పాలి. ప్రాజెక్టు నివేదికలో ప్రాజెక్టు పేరు, సమస్య, లక్ష్యాలు, సాధనాలు ,అధ్యయన పద్ధతి, పట్టికలు, విశ్లేషణ , ముగింపు మొదలైన అంశాలను పొందుపరచ వలసి ఉంటుంది.

| | |
|---|---|
| దత్తాంశ సేకరణ/ ప్రాజెక్టు నిర్వహణ | : 3 మార్కులు |
| ప్రాజెక్టు నివేదిక తయారీ | : 5 మార్కులు |
| సైవా/ నివేదికపై మాట్లాడటం | : 2 మార్కులు |

## ► 4. రాత పరీక్ష (20 మార్కులు):

నిర్దేశించిన పాఠ్యాంశం నుండి ఎంపిక చేసుకున్న విద్యా ప్రమాణాలలో 20 మార్కులకు మించకుండా 45 నిమిషముల వ్యవధిలో పరీక్ష నిర్వహించాలి. ఒకటి కంటే ఎక్కువ పరీక్షలు నిర్వహించి కూడా మదింపు చేయవచ్చు. పరీక్ష ఎప్పుడు నిర్వహించేది ముందుగా తెలియపరచకూడదు. ముఖ్యంగా రాత పరీక్ష ప్రశ్నాపత్రాన్ని తరగతి ఉపాధ్యాయుడు సొంతంగా తయారు చేసుకొనవలెను. ఇతరులు తయారు చేసిన, మార్కెట్ల నందు లభ్యమయ్యే వాటిని ఉపయోగించరాదు.

## ► 5. సాధారణ అంశాలు:

1. నిర్మాణాత్మక మూల్యాంకనం విద్యా సంవత్సరంలో నాలుగు సార్లు నిర్వహించాలి.

2. నిర్మాణాత్మక మూల్యాంకనం నిర్వహించుటకు ప్రతి సబ్జెక్టుకు 2 నోటు పుస్తకాలను కేటాయించాలి.

3. **పిల్లల భాగస్వామ్యం, ప్రాజెక్టు పనులు, లఘు పరీక్ష** అంశాలను మదింపు చేయుటకు ఒక నోటు పుస్తకాన్ని, 2 వ అంశం **రాత పనులు** మదింపునకు మరొక పుస్తకాన్ని కేటాయించాలి.

4. పుస్తక సమీక్ష , ప్రాజెక్టు పనులు, తరగతి మొత్తానికి ఒకే కృత్యము కాకుండా వేర్వేరుగా కేటాయించాలి.

5. గ్రూపులుగా విభజించినప్పుడు ప్రతి గ్రూపు నందు ఐదుగురు విద్యార్థులు ఉండునట్లు ఏర్పాటు చేయాలి.

5. విద్యార్థులు పొందిన మార్కులను గ్రేడు వారీగా రికార్డు చెయ్యాలి.

6. ప్రతి అంశము నందు చూపబడిన మార్కుల విభజన నమూనా కొరకు మాత్రమే. మార్కులు కేటాయించే విషయంలో ఉపాధ్యాయునిదే తుది నిర్ణయం.

7. ప్రాజెక్టు పనులన , ప్రయోగశాల కృత్యాలు , పుస్తక సమీక్షలను నమోదు చేయునప్పుడు నిర్దేశిత నమూనాను పాటించవలసి ఉంటుంది.

8. వీలైనంతవరకు పాఠ్య పుస్తకములో సూచించిన, తమ పాఠశాలకు అనుకూలమైన ప్రాజెక్టులను విద్యార్థులచే నిర్వహింప చేయాలి.